# దేవునిచేత క్షమించబడుట

GOSPEL 316

***"తన అతిక్రమములకు పరిహారమునొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు." కీర్తనల గ్రంథము 32:1***

మనము చేసే తప్పులు (బైబిల్ ప్రకారం పాపములు) మనలను దేవుని నుండి వేరు చేస్తాయి. దేవునితో సంబంధం బాగుపడాలంటే, నిత్యజీవం కొరకు సిద్ధంగా ఉండాలంటే, మనం దేవుని చేత క్షమించబడాలి. బైబిల్ ప్రకారం క్షమాపణ అంటే ఆ పాపాలను దేవుడు పట్టించుకోడు మరియు ఆ పాపాలకు రావలసిన నిత్య శిక్షను తొలగిస్తాడు అని అర్థం కాదు. లేదు, ఆ మూల్యం చెల్లించబడవలసిందే. శుభవార్త (సువార్త) ఏమిటంటే యేసు [పాపము లేని దైవ మానవుడు] సిలువలో చనిపోవుట ద్వారా ఆయన రక్తము చేత ముందుగానే నీకొరకు ఆ మూల్యమును చెల్లించాడు. మరొక మాటలో చెప్పాలంటే, ఆయన నీ స్థానం తీసుకున్నాడు. యేసు నీ ప్రాయశ్చిత్తమునకు ప్రత్యామ్నాయంగా మారాడు. కానీ అది చాలదు. ఆ చెల్లించబడిన మూల్యం నీకు అన్వయింపబడాలి... నీ ఖాతాలో అది జమచేయబడాలి. ప్రాముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే, అది ఎలా జరుగుతుంది? నీవు పశ్చాత్తాపపడినప్పుడు (నీ పాపముల నుండి దేవుని వైపు నీవు తిరిగినప్పుడు) మరియు యేసునందు విశ్వాసం ఉంచినప్పుడు అది జరుగుతుంది. అప్పుడు, అప్పుడు మాత్రమే, నీవు దేవుని క్షమాపణ పొందుతావు.

## మన సమస్య... ఎడబాటు

*"ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు."* రోమీయులకు 3:23

*"మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు."* యెషయా 59:2

*"మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే. ఆ దినమున తన పరిశుద్ధులయందు మహిమపరచబడుటకును, విశ్వసించినవారందరి యందు ప్రశంసింపబడుటకును, ప్రభువు వచ్చినప్పుడు అట్టివారు ఆయన సముఖము నుండియు ఆయన ప్రభావమందలి మహిమనుండియు పారదోలబడి, నిత్యనాశనమను దండన పొందుదురు."* 2 థెస్సలొనీకయులకు 1:8-10

*"ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్య జీవము."* రోమీయులకు 6:23

*"ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను."* రోమీయులకు 5:6

## దేవుని పరిష్కారం... ప్రత్యామ్నాయం

*"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."* యోహాను 3:16

*"మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై [సంతృప్తికరమైన బలియాగము] యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమయున్నది."* 1 యోహాను 4:10

*"అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను."* రోమీయులకు 5:8

*"మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసి కొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి."* 1 పేతురు 2:24

*"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను."* యోహాను 1:12

## క్షమాపణ కొరకు నీ మార్గం... యేసునందు విశ్వాసముంచుట

*"ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్త లందరు ఆయననుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను"* అపొ, కార్యములు 10:43. *"మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు"* ఎఫెసీయులకు 2:8. పశ్చాత్తాపపడుట ద్వారా యేసునందు నీవు విశ్వసించగలవు (కేవలం యేసు గురించి నమ్మితే చాలదు)... అంటే, విశ్వాసంతో యేసు వైపు తిరగడం. నీవు అలా చేయడానికి ఈ ప్రార్థన ఒక మార్గముగా ఉంటుంది. నిజంగా నీ హృదయ వాంఛ అదే అయితే, ఇలా ప్రార్థన చేయి.

**ప్రియమైన దేవా,**
**నా అవసరత ఒప్పుకుంటున్నాను... నేను పాపిని.**
**నేను పశ్చాత్తాపపడుతున్నాను... నా పాపం నుండి నీవైపు తిరుగుతున్నాను.**
**నేను యేసును విశ్వసిస్తున్నాను... ఆయన దేవుడైయుండి కూడా సిలువలో నా కొరకు చనిపోయాడని.**
**నా రక్షకునిగా ఉండుటకు నేను ఆయనను ఆహ్వానిస్తున్నాను.**
**ఆమెన్**

యేసు మన పాపముల కొరకు మూల్యమును చెల్లించాడు. మరియు యేసును నమ్ముట ద్వారా, ఆయన చెల్లించిన మూల్యం నీవు చెల్లించినట్లే అవుతుంది. నీవు దేవుని చేత క్షమింపబడ్డావు. మరియు నీవు నిత్యత్వమంతటిలో సురక్షితంగా ఉన్నావని యేసు చెప్పాడు (యోహాను 3:16).

***"తన అతిక్రమములకు పరిహారమునొందినవాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు." కీర్తనల గ్రంథము 32:1***



*దేవునిచేత క్షమించబడుట* యొక్క ఉచిత PDFలు వివిధ భాషల్లో Gospel316.org నందు లింకు చేయబడ్డాయి.

**నీవు ఆ ప్రార్థన హృదయపూర్వకంగా చేసి ఉంటే,** నీవు దేవుని చేత క్షమించబడి నిత్యత్వమంతటిలో సురక్షితంగా ఉంటావు. త్యాగపూరితమైన యేసు మరణం నీకు క్షమాపణ ఇచ్చింది. నీ ప్రస్తుత సంపదగా నిత్యజీవాన్ని నీవు కలిగియున్నావని... నీవు తీర్పులోనికి రావని... మరియు మరణము నుండి జీవములోనికి దాటిపోయావని దేవుడు వాగ్దానం చేశాడు, యోహాను 5:24. ఆయన సర్వ శక్తిగల చేతిలోనుండి నిన్ను ఎవ్వరూ లాగివేయలేరు కనుక నీవు భద్రంగా ఉన్నావు. నీవు ఆయనను పట్టుకొనటం కాదు, ఆయనే నిన్ను పట్టుకున్నాడు. యేసు ఇలా చెప్పాడు, *"నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా చేతిలోనుండి అపహరింపడు. వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికంటె గొప్పవాడు గనుక నా తండ్రి చేతిలోనుండి యెవడును వాటిని అపహరింపలేడు;"* యోహాను 10:28-29.

**ఆ ప్రార్థన చేయడానికి నీవు సిద్ధంగా లేకపోతే,** అదే నీ అతి ప్రాముఖ్యమైన ప్రాధాన్యతగా చేసుకో. నీ నిర్ణయం నిత్య ప్రాముఖ్యత మరియు పర్యవసానం కలిగి ఉంది. సమాధి తర్వాత రెండవ అవకాశం ఉండదు, *"మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును"* హెబ్రీ 9:27. మీ నిర్ణయాన్ని అడ్డుకుంటున్న జవాబు దొరకని ప్రశ్నలేవైనా మీకుంటే, దీనిని మీకు అందించిన వ్యక్తితో మాట్లాడండి.

## చిత్రములు మరియు నిర్వచనములు

**క్షమాపణ.**
క్షమాపణ. బైబిల్ ప్రకారమైన క్షమాపణ మన పాపానికి మూల్యమును కోరుతుంది. పాపానికి మూల్యం, దేవుని నుండి నిత్య ఎడబాటు. బైబిల్ ప్రకారమైన క్షమాపణ నీ పాపం మరియు దాని మూల్యం నీ నుండి పాపము లేని యేసుకు బదిలీ చేయడం. అప్పుడు దేవుడు ఆయన నీతిని మనకు అనుగ్రహించాడు. అది పరలోకంలో రెండు పుస్తకాలు ఉన్నట్లు ఉంటుంది. మొదటది, మీ పొద్దు, అందులో మీరు చేసిన చెడ్డ పనులన్నీ రాయబడి ఉంటాయి. దాని పేజీలు గుర్తులతో నిండి ఉంటాయి. మనం కొన్ని పనులు చేస్తే పాపం (క్రియాసహిత పాపం) మరియు మనం కొన్ని పనులు చేయకపోవటం పాపం (క్రియారహిత పాపం) అని బైబిల్ బోధిస్తుంది. కొన్ని ఆలోచనలు కూడా పాపముగా ఉండవచ్చు. రోజుకు మూడు పాపములు చేస్తే సంవత్సరానికి 1,000 పాపాలు చేసినట్లే. జీవితకాలమంతటిలో, చాలా పాపాలు కూడగట్టుకుంటాము. మరొక పుస్తకం పాపం లేని యేసు పొద్దు పుస్తకం. దాని పేజీలు శుభ్రంగా మరియు మచ్చలేకుండా ఉన్నాయి. నీవు యేసును నమ్మినప్పుడు, ఆ రెండు పుస్తకాల మీద ఉండే అట్టలు ఒకదానిది మరొక దానికి వేసినట్లు ఉంటుంది. అప్పుడు నీపేరు వ్రాయబడి ఉన్న పొద్దు పుస్తకం శుభ్రంగా ఉంటుంది. నీ పాపం మరియు దాని మూల్యం తొలగిపోతాయి.

**నిజమైన పరిష్కారం.**
యేసు ఇలా చెప్పాడు: *"యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు"* యోహాను 14:6. నీ పాపం వలన దేవునికి దూరమగుటకు బైబిల్లోని పరిష్కారం ప్రత్యేకమైనది. నిత్యత్వంలో ప్రవేశించిన తర్వాత ఏదో ఒక దేవుడు మన పాపాలు పట్టించుకోకుండా విడిచిపెట్టవచ్చు అనే ఆశతో మనం మన పాపాలతోనే నిత్యత్వంలో ప్రవేశించాలి అని ఇతర మతాలు బోధిస్తాయి. యేసు మార్గం ప్రత్యేకమైనది ఎందుకంటే, అక్కడ మనకు పాప క్షమాపణ దొరుకుతుంది... అది మనలను శుద్ధి చేస్తుంది. అప్పుడు మనం దేవుని ఎదుర్కొని మన పాపాలు యేసుకు బదిలీ చేయబడ్డాయి కనుక పాపములు తుడిచివేయబడిన వ్యక్తులముగా నిత్యత్వంలోనికి ప్రవేశిస్తాము. ఆపొస్తలుడైన పేతురు, *"మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను"* అపో, కార్యములు 4:12. ఆపొస్తలుడైన పౌలు, *"దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్య వర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను. దీనినిగూర్చిన సాక్ష్యము యుక్త కాలములయందు ఇయ్యబడును"* 1 తిమోతికి 2:5-6. యేసు మార్గం ఒక్కటే నిజమైన పరిష్కారం.

**యేసునందు విశ్వసించుట.**
యేసునందు విశ్వసించుట యేసు *గురించి* నమ్ముటకంటే గొప్పది. మీరు ఒక ప్రయాణికునిగా విమానంలో ఎత్తైన పర్వతాల మీదుగా ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా ఇంజిన్లు పాడైపోవటం ప్రారంభించాయని ఊహించుకోండి. ఆ విమానం మంటలు రాజుకొని పడిపోవటం మొదలైంది. అందరూ పారాచూట్ ధరించి తెరిచి ఉంచబడిన ఒక ద్వారం గుండా క్రిందికి దూకమని పైలెట్ చెప్పాడు. పారాచూట్ల గురించి మీకు తెలుసు. మీరు టి.వి.లో వాటిని చూశారు. కానీ ఇప్పుడ పరిస్థితి వేరు. తెరువబడిన ఆ విమాన ద్వారం గుండా దూకాలంటే, పారాచూట్ల *గురించి* నమ్ముట సరిపోదు... దానికి పారాచూట్ *నందు* విశ్వాసం ఉంచాలి. మరియు కొండలు ఎక్కేవారు వీపు మీద మోసే సంచి ఇక్కడ పనిచేయదు. మీరు బ్రతకాలంటే సరైన పారాచూట్ అవసరం... అది లేకుండా బయట అడుగు పెట్టడం అంటే చచ్చిపోవడమే. పారాచూట్ ధరించుకొని అడుగు బయటికి పట్టడం అంటే 100% విశ్వాస నిబద్ధత ఉంది అని అర్థం. మీకు కొన్ని సందేహాలు ఉండి ఉండవచ్చు... కానీ, బ్రతకాలంటే ఆ పారాచూట్ మీద పూర్తి నమ్మకం ఉండాలి. యేసు ఒక్కడే నిజమైన నిత్య పారాచూట్. విశ్వాసంతో అడుగు ముందుకు వేయండి. ఆయనను విశ్వాసించండి!

**ముద్రణా సూచనలు.** ఒక పేజీ మీద రెండు ప్రక్కల ముద్రించాలని మా సలహా. కలర్ లేదా బ్లాక్ అండ్ వైట్ గాని ముద్రించండి.

---

*దేవునిచేత క్షమించబడుట* © 2024 www.Gospel316.org నుండి సేకరించబడి Acts One Eight వారిచే ప్రచురించబడింది. మీరు ఈ పూర్తి విషయాన్ని అనుసంధానం చేసినట్లయితే, దీనిని ఉచితంగా ముద్రించుట, ప్రతులు చేయుట, పోస్టు చేయుట, లేదా మెసేజ్ చేయుట జరిగించవచ్చు. అంతేకాకుండా, మీ పరిచర్య లేదా సంఘు పేరు లేదా లోగో కూడా జతచేయవచ్చు. Acts One Eight బైబిల్ పై ఆధారపడి ఉంటుంది. ప్రజలు యేసు క్రీస్తునందు విశ్వాసములోనికి రావడానికి మరియు వారు ఆయన శిష్యులుగా ఎదగడానికి వారికి సహాయపడటానికి ఇది నిర్వహించబడుతుంది. ఆంగ్లము కాక ఇతర భాషల్లోనికి అనువాదం www.ChristianLingua.com. వారిచే చేయబడింది. ప్రాథమిక ఆంగ్ల ప్రచురణలోని బైబిల్ ఉల్లేఖనాలు New American Standard Bible (NASB) నుండి తీసుకొనబడినవి. ఈ అనువాదంలోని బైబిల్ ఉల్లేఖనాలు The Bible Soceity of India వారి Telugu OV నుండి తీసుకొనబడినవి.